సూర్య
www.suryaa.com



# విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా శాస్త్రీయ నృత్య కార్యక్రమం

## ప్రపంచ ప్రఖ్యాత భరతనాట్య కళాకారిణి డాక్టర్ బాలాదేవి చంద్రశేఖర్ ప్రత్యేక ప్రదర్శన



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో భారతీయ సంప్రదాయ కళలను విద్యార్థులకు చేరువ చేసే లక్ష్యంతో శాస్త్రీయ నృత్య కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్లర్ కల్నల్ ప్రొఫెసర్ పీ. నాగభూషణ్ సోమవారం తెలిపారు. స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగం, డీన్‌ఉస్టూడెంట్ అఫైర్స్ కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతిగాంచిన ప్రముఖ భరతనాట్య నృత్య కళాకారిణి డాక్టర్ బాలాదేవి చంద్రశేఖర్ ప్రత్యేక శాస్త్రీయ నృత్య ప్రదర్శన ఇచ్చారు. భారతీయ శాస్త్రీయ నృత్యానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకువచ్చిన కళాకారిణిగా డాక్టర్ బాలాదేవి చంద్రశేఖర్‌కు విశేషమైన పేరు ఉందని వైస్ చాన్స్లర్ పేర్కొన్నారు. డాక్టర్ బాలాదేవి చంద్రశేఖర్ భారతదేశంతో పాటు అమెరికా, యూరప్, ఆసియా దేశాల్లోని అనేక ప్రతిష్ఠాత్మక వేదికలపై నృత్య ప్రదర్శనలు ఇచ్చి భారతీయ సంస్కృతి వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేశారని పేర్కొన్నారు. ఆమె నృత్యాలలో అభినయం, లయ, భావం, కథనం సమన్వయంగా ప్రతిబింబిస్తాయన్నారు. ఈ శాస్త్రీయ నృత్య కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సాంస్కృతిక అవగాహన, సృజనాత్మక ఆలోచన, కళల పట్ల ఆసక్తి పెంపొందించడమే లక్ష్యమని వైస్ చాన్స్లర్ వివరించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, అధ్యాపకులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై శాస్త్రీయ నృత్య వైభవాన్ని తనివితీరా ఆస్వాదించారు.